



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 28 జులై 2025 పేజీలు 8


# ఈ సెల్‌ఫోన్ లొల్లి అవసరమా..?





2 లో

- శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఎక్కువైన సెల్ఫోన్ సిబ్బంది ఆగడాలు
- మహిళా భక్తులను పరిశీలన చేసే అధికారం పురుష సిబ్బందికి ఎవరిచ్చారు ?

(పెనుగంచిప్రోలు, జులై 27, మేజర్ న్యూస్)

## ప్రజలందరూ ఆరోగ్యంగా వుంటేనే సమాజాభివృద్ధి



- కేశినేని ఫౌండేషన్, ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం
- ఫ్రీ మెగా ఐ మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన కేశినేని వెంకట్
- సోమవారం శంకర్ కంటి ఆసుపత్రిలో 30 మందికి కంటి ఆపరేషన్లు
- కంటి పరీక్షలు చేయించుకున్న 250 మంది

8

### నేటి యువతకు ఆదర్శం

## అబ్దుల్ కలాం జీవితం

వాడవాడలా మిసైల్ మ్యాన్ అబ్దుల్ కలాంకి ఘన నివాళి




వివరాలు 5లో



## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



వివరాలు 8 లో

### ఏపీని మరింత నరకప్రాయం చేసేందుకు

# జగన్ కుట్రలు

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు.

గంగినేనిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి జరుగుతుంటే...గత ప్రభుత్వంలో ఏపీని అధోగతి పాలు చేయటమే కాకుండా ఇంకా నరకప్రాయం చేసేందుకు జగన్మోహన్ రెడ్డి చూస్తున్నాడని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.జి.కొండూరు మండలం గంగినేనిపాలెం గ్రామంలో అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొన్నారు. గంగినేనిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొని నూతన త్రిసభ్య కమిటీని అభినందించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. చైర్మన్గా మంగలంపాటి వెంకటేశ్వరరావు, సభ్యులుగా మల్లెబోయిన సాంబయ్య, యర్రబోలు నెహ్రూ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అరాచక

మిగతా 2లో...




## ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, అంకగణిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి సిప్ అబాకస్ కృషి

### ఎస్ఐపి అబాకస్ ఆంధ్ర ప్రదేశ్ హెడ్ గోపాలకృష్ణ

**విజయవాడ మేజర్ న్యూస్ :** నగరంలో జరిగిన ప్రముఖ కన్వెన్షన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ చక్రవర్తి పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లలలోని దాగివున్న నైపుణ్యాన్ని , ప్రతిభను గుర్తించే విధంగా ఇటువంటి సంస్థలు పనిచేయడం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థులకు గణితం పట్ల ఆసక్తి, జిజ్ఞాస పెంచే లక్ష్యంగా సిప్ అకాడమీ అబాకాస్ పై శిక్షణ ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం ఎస్ఐపి అబాకస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ హెడ్ గోపాలకృష్ణ మాట్లాడుతూ తమ సంస్థ 2003 లో ప్రారంభించడం జరిగిందని చెప్పారు. దేశ వ్యాప్తంగా సుమారుగా 1000 ఫ్రాంచైజెస్ ద్వారా తమ సేవలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో సుమారుగా 23 ఫ్రాంచైజెస్ ఉన్నాయన్నారు. తమ సంస్థ ముఖ్య ఉద్దేశం పిల్లలలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, అంకగణిత నైపుణ్యాలు పెంచడం అని చెప్పారు. ఈ రోజు నిర్వహించిన పోటీలలో సుమారు 1100 మంది విద్యార్థులు పాల్గొని కేవలం 5 నిమిషాల్లో 120 పైగా క్యాలుకేషన్స్ ను చేశారని చెప్పారు. ఈ పోటీ పరీక్షలు వివిధ స్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు సర్టిఫికెట్, ట్రోఫీ మెడల్స్ అందించడం జరుగుతుందని తెలిపారు.

## కిరణ్ రాజును పరామర్శించిన వైసీపీ నాయకులు



**పమిడిముక్కల జూన్ 27 మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్ రాజ్ శస్త్ర చికిత్స చేయించుకోగా ఆయనను పలువురు నాయకులు పరామర్శించారు. విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో తొంటికి సర్జరీ చేయించుకున్న కిరణ్ రాజు పమిడిముక్కల మండలానికి చెందిన నాయకులు ఆదివారం పరామర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పమిడిముక్కల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్కిపూడి బుజ్జి, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మండల పార్టీ కార్యదర్శి కంభపు లక్ష్మయ్య, ఎంపిటిసి సభ్యులు గుర్విందపల్లి వంశీ, సీనియర్ నాయకులు కొణతం శివరామకృష్ణ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## అమ్మవార్లకు చీర సారె సమర్పణ



**జి కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరులోని శ్రీ కోదండ రామాలయం విగ్రహ దాతలైన కీర్తిశేషులు పెదగమళ్ళ వెంకటేశ్వరరావు పద్మావతి కుటుంబీకులు డాక్టర్ పెదగమళ్ళ నాగరాజు నాగరాణి దంపతులు అమ్మవార్లకు ఆదివారం చీర సారెను సమర్పించారు ముందుగా గ్రామంలో గల అమృత లింగేశ్వర స్వామి సహిత పార్వతీదేవి అమ్మవారికి సారెను అందించారు తదనంతరం శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ఆండాలమ్మ రాజ్యలక్ష్మి అమ్మవార్లకు సారె సమర్పించి కోదండ రామాలయంలో స్వామివార్లకు నూతన వస్త్రాలు బహుకరించి సీతమ్మవారికి సారెను అందించారు ప్రతి సంవత్సరం శ్రావణ మాసపు సారెను అందించడం తమ ఆనవాయితీగా ఇస్తున్నామని పద్మావతి తెలియజేశారు మంగళ వాయిద్యాలతో ఆలయ పూజారి కృష్ణమాచార్యులు పెదబాబు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం భక్తులకు స్వీట్లు గాజులు చలిమిడి పాయసం పులిహోరతో పాటు గోరింటాకు అందించారు ఈ కార్యక్రమంలో దుర్గ భవాని నాగ రాజ్యలక్ష్మి నాగ శిరీష పలువురు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఈ సెల్ ఫోన్ లొల్లి అవసరమా...?

### శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఎక్కువైన సెల్ఫోన్ సిబ్బంది ఆగడాలు

### మహిళా భక్తులను పరిశీలన చేసే అధికారం పురుష సిబ్బందికి ఎవరిచ్చారు ?

పెనుగంచిప్రోలు, జులై 27, మేజర్ న్యూస్ : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం ప్రధాన ద్వారం వద్ద ఉన్న సెల్ ఫోన్ పాటనురద్దు చేయాలి లేదా అక్కడ ఉన్న విధానాన్ని రద్దు చేయాలి. మహిళా భక్తులపై చేయి వేసినెట్టే అధికారం వీరికి ఎవరిచ్చారు. అసలు మహిళా భక్తులను పరిశీలన చేసే అధికారం పురుష సిబ్బందికి ఎవరు ఇచ్చారు. అసలు వీళ్ళ యొక్క వింత ప్రవర్తన ఏమిటి భక్తులకు అర్థం కావటములేదు. ఈ సెల్ఫోన్ పాటదారుల సిబ్బంది దూకుడు ఇంకా ఎంత కాలం భరించాలి ఈ భక్తులు. ఈ సెల్ ఫోన్ లొల్లి ఇలాగనే కొన సా గితే అమ్మవారి దేవాలయానికి భక్తులు రాక తక్కువవుతుంది. ఇప్పటికే అమ్మవారి ఆలయ వద్ద సౌకర్యాలు నీల్. దోపిడీ ఫుల్. అమ్మవారి పైన భక్తితోనే ఈ దేవాలయానికి రావటం జరుగుతుందని భక్తులు అంటున్నారు. అసలు ఈ ఆలయానికి అధికారులు ఉన్నారా లేరా ఉంటే ఇలాంటి దౌర్భాగ్యపు స్థితి భక్తులపై ఏమిటి. వెంటనే జగ్గయ్యపేట



శాసనసభ్యులైనా ఈ ఆలయం వద్దజరుగుతున్నటువంటి ఇలాంటి దౌర్భాగ్యపు సంఘటనలను ఖండించాలి. ఇంత జరుగుతున్న పాలకమండలి ఏం చేస్తుంది? పాలకమండలి చురుకుగా పని చేస్తే వీరు ఇలా ప్రవర్తిస్తారా. అమ్మవారి భక్తుల వైపు అధికారులు, పాలకమండలి పనిచేస్తుందా ?లేకపోతే లోపాయికారిగా ఈ పాట దారులకు తొత్తుగా ఉంటారా వేచి చూద్దామంటున్న భక్తులు.



## సేగిరెడ్డిపాడులో ఇంటింటికి సుపరిపాలన

**జి కొండూరు మేజర్ న్యూస్ :** కందులపాడు శివారు చెంగిరెడ్డిపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కందులపాడు శివారు చెగిరెడ్డిపాడు గ్రామంలో గడపగడపకు వెళ్ళి, కూటమి ప్రభుత్వం ఏర్పడినాక సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా వేసిన తొలి అడుగులుతల్లికి వందనం, రాబోయే సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకుని సూపర్ సిక్స్ అమలు దిశగా పరుగులు పెడుతున్న కూ టమి ప్రభుత్వ విజయాలను వివరించారురాబోయే రోజుల్లో అన్నదాత సుఖీభవ, ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 45 ఏళ్లు దాటిన బీసీ ఎస్సీ ఎస్టీ వారికి నాలుగు వేల పెన్షన్ వంటి ఎన్నో కార్యక్రమాలు రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం చేస్తుందని భరోసా కల్పిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పజూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, ఏం సి మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలూరు రాజబాబు, సర్పంచ్ నెల్లూరు శ్రీదేవి శ్రీనివాస్, మందా రమేష్, అలెగ్జాండర్, వీ సం ప్రభాకర్, దేవరపల్లి పెద్ద వెంకటేశ్వరరావు, మంద కాటయ్య,, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కొమ్మా కోటేశ్వరరావు(కోట్లు) జన్మదిన వేడుకలు



**గన్నవరం, జులై 27, మేజర్ న్యూస్ :** గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, గన్నవరం నియోజకవర్గ విజయవాడ రూరల్ మండలం వైసీపీ సీనియర్ నాయకుడు కొమ్మా కోటేశ్వరరావు(కోట్లు) జన్మదిన వేడుకలను రూరల్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. విజయవాడ రూరల్ మండల వైసీపీ అధ్యక్షుడు శీలం రంగారావు ఆధ్వర్యంలో ప్రసాదంపాడులోని కోట్లు కార్యాలయంలో వైసీపీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాకర్లమూడి సువర్ణరాజు, చెన్ను కమల్ రాజు, చెన్ను రవీంద్ర, కోనేరు సుబ్బారావు, సమ్మెట సాంబశివరావు, మెండె సుధాకర్, సుబ్రహ్మణ్యం రాజు, బోయిన భాను, సాదం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ దూరు రత్నం, తోట సునీత, ఎంపీటీసీలు రసూల్, శేఖర్, నూకల పుల్లయ్య, కూరాకుల సుబ్బారావు, పిన్ని బోయిన గోపి, సర్నాల రవి, పిన్ని బోయిన రవికుమార్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని మరింత నరకప్రాయం చేసేందుకు జగన్ కుట్రలు

(మొదటిపేజీ తరువాయి)

పాలనకు వ్యతిరేకంగా పవన్ కళ్యాణ్ కూడా తోడు కాబట్టే కూటమి ప్రభుత్వం ఏర్పడింది. యువత రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంది. తెలుగువారి ఆత్మగౌరవాన్ని అన్న ఎన్టీఆర్ నిలబెట్టారు. అన్న ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారు. అప్పట్లో 35 రూపాయలు చొప్పున పింఛన్ అందజేస్తుండగా అది అంచలంచెలుగా పెరిగి నేడు రూ.4 వేలకు చేరుకుంది. సుమారు 2,000 మంది ఓటర్లు ఉన్న గంగినేని గ్రామంలో 670 మందికి వివిధ రకాల పింఛన్లు అందజేస్తున్నాము. ఈ ఒక్క గ్రామంలోనే ప్రతినెలా పింఛన్లు నిమిత్తం రూ.27.40 లక్షలు ఇస్తున్నాము. ప్రతినెలా రూ.4,200 కోట్ల రూపాయల పింఛన్లను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. గత ప్రభుత్వం అమ్మఒడి కింద ఏడాదికి రూ.6 వేల కోట్లు పంపిణీ చేస్తే...కూటమి ప్రభుత్వం ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి కలిపి రాష్ట్రవ్యాప్తంగా రూ.9,500 కోట్ల రూపాయలు పంపిణీ చేసింది. ప్రతినెల ఉద్యోగస్తులకు జీతాలు ఒకటో తేదీన చెల్లిస్తూ, సాంఘిక పింఛన్లు చెల్లిస్తూ కూటమి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టింది. జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోంది. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఈ రాష్ట్రం పరపతి కోల్పోయింది. ఒక్క రూపాయి కూడా అప్పు పుట్టే పరిస్థితి లేదు. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి జనాలను రెచ్చగొట్టి అల్లర్లు, అలజడి సృష్టిస్తున్నాడు.

ఓ పక్క చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి ఆదాయాన్ని పెంచాలని దృఢమైన సంకల్పంతో పనిచేస్తుంటే... మరోపక్క జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఆందోళనలు చేస్తూ వాటిని రాకుండా అడ్డుకునేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి వెనుక నుంచి గోతులు తవ్వుతూ పరిశ్రమలు రాకుండా లేఖలు రాస్తున్నాడు. ఇదిలా ఉంటే ఇటీవల జి.కొండూరులో మీటింగ్ పెట్టిన వైసీపీ నాయకుడు వర్షాలు లేవని ఎగతాళిగా మాట్లాడాడు. కానీ వారం రోజుల్లోనే విస్తారంగా వర్షాలు కురిసి రైతులు పంటల సాగు చేస్తున్నారు. రాష్ట్రంలో




జలాశయాలు కూడా నిండుతున్నాయి. ఏపీలో సుభిక్షంగా పాలన జరుగుతుంది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులన్నీ సరిదిద్దుతున్నారు. జగన్మోహన్ రెడ్డి ధనాపేక్షతో గత ప్రభుత్వం మద్యం కుంభకోణం కారణంగా నాసిరకం మద్యం సేవించి ఎంతోమంది మృతి చెందారు. మద్యం కుంభకోణంలో దోచేసిన వేలాదికోట్ల రూపాయల లారీల, లారీలు సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలని జగన్మోహన్ రెడ్డి అండ్ కో కుట్రలు పన్నారు. వారు చేసిన అకృత్యాలకు అక్కా చెల్లెళ్లు, రాష్ట్ర ప్రజలందరూ సరైన తీర్పునిచ్చారు. మైలవరం నియోజవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రికార్డు స్థాయిలో ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నాం. పార్టీలు, కులాలకు అధికంగా ప్రభుత్వం నుంచి అందే ఆర్థిక సహాయాన్ని సాధ్యమైనంత వరకు అర్హులైన వారికి వర్తింప చేస్తున్నాం. జి.కొండూరు నుంచి గంగినేనిపాలెం రహదారి అభివృద్ధి కూడా మిగిలిన 15% పనులను అతి త్వరలోనే పూర్తి చేస్తానన్నారు. అలాగే నియోజకవర్గంలో మిగిలిన రోడ్ల అభివృద్ధికి కూడా ప్రతిపాదనలు పంపాం. దీనిపై మంత్రిని ప్రత్యేకంగా కల్సి విజ్ఞప్తి చేశా. మైలవరం-చంద్రాల రహదారి, కందులపాడు-గణపవరం రహదారి అభివృద్ధి పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. అని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# ఎకోలక్స్ - 'డైమండ్ జ్యువెలరీకి నూతన నిర్వచనమిచ్చే భవిష్యత్తు లగ్జరీ'

## విజయవాడలో ప్రారంభమైన షోరూమ్‌పై 30% నుంచి 50% ఆఫర్





**విజయవాడ మేజర్ న్యూస్ :** నైతికత, ఆవిష్కరణ, అద్భుత శిల్పకళ కలబోసిన మెరుపు కాంతుల్లో, ఎకోలక్స్ తమ మొదటి ఫ్లాగ్‌షిప్ ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువెలరీ స్టోర్‌ను విజయవాడలో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి తేజస్వి మడివాడ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే గోల్డ్ మెడల్ డైరెక్టర్ అంజు దేవి, సేవాభారతీ సంయుక్త కార్యదర్శి నాగలక్ష్మి పాఠి, ఫిక్కీ ఫ్లో సభ్యురాలు లలితా పాఠి, కస్టమర్ కోర్ట్ మధ్యవర్తి సభ్యురాలు దారా కరుణశ్రీ, డేటా అనలిస్టు సౌజన్య కంచెర్ల ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఎకోలక్స్ స్థాపకులు సిద్ధాంత్ సంగ్వీ, ప్రతీక్ కోఠారి మాట్లాడుతూ – "ఇకోలక్స్‌కి అన్ని వయస్సులవారికీ, అన్ని జాతీయతలకు అనుగుణంగా గ్లామర్, సంప్రదాయాన్ని సమ్మేళనం చేసే అత్యద్భుతమైన ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువెలరీ కలెక్షన్ ఉంది" అన్నారు. ఇతర ల్యాబ్ గ్రోన్ డైమండ్ బ్రాండ్‌లతో పోల్చితే ఎకోలక్స్ ప్రత్యేకత ఏమిటంటే, వీరి స్వంత మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఉంది. ఇందులో స్వంత డైమండ్ గ్రేడర్లు, డిజైనర్లు, నిపుణులైన శిల్పులు, నిపుణులైన అమ్మకాల బృందం ఉంటారు. ఉత్పత్తి నుండి నేరుగా షోరూమ్‌కి జ్యువెలరీ తీసుకు రావడం వల్ల వినియోగదారులకు నాణ్యతతో పాటు ధరలలోనూ ప్రయోజనం కలుగుతుంది. ఎకోలక్స్ వద్ద ఉంగరాలు, వలయాలు, బంగారు హారాలు, చెవిపూసలు వంటి విస్తృతమైన డైమండ్-గోల్డ్ కలయిక కలెక్షన్ అందుబాటులో ఉంది. అలాగే కస్టమర్లకు వారి అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక డిజైన్లు తయారు చేసే అవకాశం కూడా ఉంది. ఎకోలక్స్ వచ్చే ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా 10 రిటైల్ స్టోర్లు ప్రారంభించాలనే లక్ష్యంతో పాటు ఫ్రాంచైజీ మోడల్‌ను అందుబాటులోకి తేనుందని ప్రకటించింది. అంతేకాకుండా మహిళా సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేలా మహిళా వ్యాపారవేత్తల కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఎకోలక్స్ అంతర్జాతీయ మార్కెట్లలో కూడా తన ఉనికిని సాధించింది. అమెరికా, ఆస్ట్రేలియా, యూకే, ఫార్‌ఈస్ట్ దేశాలలో ఎగ్జిబిషన్లను నిరంతరం నిర్వహిస్తోంది. ఈ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఎకోలక్స్ 2025 జూలై 31 వరకు కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్లను అందిస్తోంది: డైమండ్ ధరలపై 30% డిస్కౌంట్, మేకింగ్ ఛార్జీలపై 50% డిస్కౌంట్,.15,000/- పైగా కొనుగోలు చేసిన కస్టమర్లకు ఉచితంగా బంగారు నాణెం (షరతులు వర్తించవు). బహుళ రంగాల ప్రముఖులు ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసి ఎకోలక్స్ ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువెలరీ వైవిధ్యాన్ని మెచ్చుకున్నారు. మీ సందర్శన కోసం చిరునామా: బిల్డింగ్ నం. 40-1-52, ఎంజీ రోడ్, ఇబ్రాయెల్‌పేట్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520010, నమ్మకంతో కూడిన సంప్రదాయానికి సేవలో ఉంది ఎకోలక్స్.

# రౌడీషీటర్‌లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీసు కమిషనరేట్ పరిదిలోని అన్నీ పోలీసు స్టేషన్ల, టాస్క్ ఫోర్స్ కార్యాలయం లలో అయా పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్ లకు, లా %డ% ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్ లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు ఆదివారం వివిధ సమయాలలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజా యి, ఇతర మత్తు పదార్ధాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకు ని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఎన్.టి.ఆర్. జిల్లా నగరంలో విస్తృతంగా తనిఖీలు











**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లానందు శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఎ.సి.పి.లు ఎస్. కిరణ్ కుమార్, కె.లతాకుమారి పర్యవేక్షణలో, పోలీస్ కమీషనరేట్ పరిదిలో ఇంటర్ సెప్టర్, యాంటీ నార్కోటిక్ /ఈగల్ టీం లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీ నిర్వహించి చట్ట వ్యతిరేకంగా మద్యం, గంజాయి, ఇతర వస్తువులను రవాణా నియంత్రించడం, అనుమానిత ప్రదేశములపై నిఘా పటిష్టం చేయడంతోపాటు విరివిగా ఆయా ప్రదేశాలను తనిఖీ చేయడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిని అదుపులోకి తీసుకోవడంతో వారికి మత్తు పధార్ధాలను సేవించడం వలన కలిగే అనార్ధాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. మాదకద్రవ్యాలను ఉపయోగించడం వలన కలిగే అనర్ధాలపై స్కూల్స్, కళాశాలల, పబ్లిక్ ప్రదేశాలలో యువతకు పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో శనివారం ఇంటర్ సెప్టర్, యాంటీ నార్కోటిక్ /ఈగల్ టీం బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించి 163 మంది వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, వారిలో 69 మంది అనుమానిత వ్యక్తులను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్ ద్వారా తనిఖీ చేయడం జరిగింది. ఓపెన్ ప్రదేశాలలో మద్యం సేవించిన 31 మందిని అదుపులోనికి తీసుకుని తగు చర్య నిమిత్తం వారిని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో లేడీస్ హాస్టల్స్ సమీపంలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

## ఓరియంట్ ఎలక్ట్రిక్ నుంచి నెక్స్ట్ జెన్ బిఎల్డీసీ ఫ్యాన్ శ్రేణి





**విజయవాడ మేజర్ న్యూస్ :** వైవిధ్యభరితమైన మూడు బిలియన్ల అమెరికన్ డాలర్ల సీకేఏ బిర్లా గ్రూప్‌లో భాగ మైన ఓరియంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్, తన నెక్స్ట్ జెన్ బిఎల్డీసీ సీలింగ్ ఫ్యాన్ శ్రేణిని విడుదల చేసింది. ఇవి స్మార్ట్ వాయిస్ కంట్రోల్‌తో విస్పర్ క్వైట్ పనితీరును అందిస్తుం డగా, బోల్డ్, వైబ్రెంట్ రంగులు, ఫినిషింగ్‌లలో అందుబాటులోకి వచ్చాయి. చక్కని క్రీమ్ లాట్టే, డార్క్ ఆలివ్ నుంచి ఐస్ బ్లూ బోల్డ్ వైబ్రెన్సీ వరకు, ఈ శ్రేణి 40 పైగా రంగుల ఎంపికలలో అందుబాటులోకి వచ్చింది. నేటి వివేకవంతమైన వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా, ఆధునిక జీవన ప్రదేశాల సౌందర్య సామరస్యాన్ని పెంచేందుకు డిజైన్, సాంకేతికత విలక్షణమైన మిశ్రమాన్ని అందించేందుకు ఈ శ్రేణిని రూపొందించినట్లు ఓరియంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ రవీంద్ర సింగ్ నేగి తెలిపారు.

## సామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, జెడ్ ఫ్లిప్ 7, జెడ్ ఫ్లిప్ 7 ఎఫ్‌ఈ, వాచ్ 8, వాచ్ 8 క్లాసిక్ విక్రయాలు ప్రారంభం





**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, భారతదేశంలోని వినియోగదారుల కోసం దాని ఏడవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7ఎఫ్‌ఈతో పాటు గెలాక్సీ వాచ్ 8 సిరీస్‌లను విక్రయిస్తున్నట్లు వెల్లడించింది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, జెడ్ ఫ్లిప్ 7ఎఫ్ఈ, గెలాక్సీ వాచ్ 8 సిరీస్‌లు సమీప రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు సాంసంగ్ డాట్ కామ్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లలో కూడా ఈ పరికరాలను కొనుగోలు చేయవచ్చు.

## యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు



**మొవ్వ మేజర్ న్యూస్ :** ఎరువులు దుకాణదారులు యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని జిల్లా రైతు సంఘం కోసూరు శివ నాగేంద్ర ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని చినముత్తేవి గ్రామంలో రావూరి అజయ్ భవనంలో విలేకరులతో మాట్లాడుతూ ఎరువుల దుకాణదారులు యూరియాను కృత్రిమ కొరత సృష్టించటంతో పాటు కాంప్లెక్స్ ఎరువులు, గుళికలు, కొంటేనే యూరియాను ఇస్తామని నిబంధనలు పెడుతున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. సహకార సంఘాల్లో యూరియా (50కిలోల) 250 రూపాయలకు అమ్ముతుండగా, ఎరువులు దుకాణాల్లో 320 నుంచి 350 రూపాయల వరకు అమ్మకాలు జరుపుతున్నారన్నారు. సహకార సంఘాలు, రైతు సేవ కేంద్రాలు ద్వారా యూరియా, కాంప్లెక్స్ ఎరువులను రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వెంటనే స్పందించి ఎరువులు దుకాణాల్లో జరుగుతున్న యూరియా కృత్రిమ కొరత, అధిక ధరలపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపి సంబంధిత ఎరువుల దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని శివ నాగేంద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, సిపిఎం నేతలు కొడాలి కరుణాకర్ రావు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ అధ్యక్షునిగా శివాజీ బాధ్యతలు



**పెడన, మేజర్ న్యూస్:** గూడూరు మండలం ఆకులమన్నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్ )చైర్ పర్సన్ గా ఎజ్జు శివాజీ బాధ్యతలు స్వీకరించారు. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు ఈ పాలకవర్గం నియమించబడింది. మెంబర్లుగా కొటారి నాంచారయ్య సంఘ కుమారి కూడా తమ పదవి బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా సంఘం కార్యదర్శి పెన్నేరు రామకృష్ణ సిబ్బంది తదితరులు నూతన పాలకవర్గాన్ని అభినందించారు. ఈ సొసైటీ కేడీసీసీ పెడన బ్రాంచ్ పరిధిలో కొనసాగుతుంది.




## ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధుల నివారణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దీర్ఘకాలిక వ్యాధులను ఆయుర్వేద వైద్యంతో నివారించవచ్చని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, పంచకర్మ వైద్య నిపుణులు శుభకర ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డా. జి రంగ నాథ్ అన్నారు. ఉదయపు నడక మిత్రమండలి, మహిళా విభాగం ఆధ్వర్యం లో స్థానిక గాంధీనగర్ వాకర్స్ భవనాల్లో జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డా. రంగనాథ్ కేరళీయ పంచకర్మల వైద్యం అనే అంశం పై ప్రసంగించారు. పైల్స్, ఫిస్టులా, ఫిషర్ వ్యాధులను శస్త్ర చికిత్స లేకుండా నివారించ వచ్చన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సమస్యల నివారణ గురించి వివరించారు. మన జీవన శైలి, తీసుకునే ఆహారం ఆరోగ్యానికి ప్రధాన కారణాలన్నారు. స్థూలకాయం వలన వచ్చే అనర్ధాలను వివరించారు. నడక మిత్ర మండలి అధ్యక్షులు జల్దు మురళీనాథ్ ఆధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి ఘంటశాల రాము, కోశాధికారి వేదా లక్ష్మీ నరసింహం, జోన్ ఛైర్ పర్సన్ కారుమూరి రాజేంద్ర ప్రసాద్, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు లంకిశెట్టి నీరజ, విన్నకోట సత్యవతి(సంధ్య), వై జగన్మోహన రావు, పెసల వెంకటేశ్వర్లు, పి మధుసూదన రావు, తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా సుపరిపాలనలో తొలి అడుగు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఆదివారం కోలాహలంగా జరిగింది. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల ప్రోగ్రామ్ కన్వీనర్ కర్రా సుధాకర్ ల నేతృత్వంలో స్థానిక 8 వ వార్డులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద నివాళు లర్పించి అనంతరం స్థానిక ప్రజలను కలసి ప్రభుత్వ విజయాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.. ఈ సందర్భంగా స్థానికులు డప్పు వాధ్యాలతో తెలుగుదేశం నేతలకు స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు పర్చూరి దుర్గాప్రసాద్, బండే రాఘవ, షేక్ బాబావలే మండలి రామమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగం గా ఆదివారం స్థానిక ఏడవ వార్డులో కూటమి నేతలు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సూపర్ సిక్స్ పథకాలు సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టారు. వార్డులో ఉన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి వైస్ చైర్మ న్ బచ్చు రఘునాథ ప్రసాద్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ బచ్చు కృష్ణ కుమారి, చందన రంగారావు, గుడివాడ శివరావు మొగల్ మురాద్, యల వర్తి చిన్న, అన్నపురెడ్డి రామదాసు, మండలి శేషు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**నందిగామ, జులై 27, మేజర్ న్యూస్:** మండ లంలోని గోళ్ళమూడి గ్రామంలోని తెలుగుదే శం పార్టీ నాయకులు గాడిపర్తి శ్రీనివాసరావు స్వగృహములో జరిగిన వారి మేనకోడలు నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కూటమి నాయకులు పాల్గొని కాబోయే వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** మహిళలు, బాలికల యొక్క రక్షణ కొరకు కల్పించబడుతున్న మహిళా చట్టాలను గురించి మహిళలకు, విధ్యార్ధినీ విధ్యార్ధులకు శక్తి యాప్, 112 (అత్యవసర సేవలు), 1930 (సైబర్ మోసాల నివేదికల కోసం), 1098 (బాలల హెల్ప్‌లైన్), 181 (మహిళల హెల్ప్‌లైన్), 1073 (ట్రాఫిక్ సమాచారం కోసం), 101 (ఫైర్ ఎమర్జెన్సీ) వంటి కీలకమైన టోల్-ఫ్రీ నెంబర్ లపై విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా ఆపద సమయాలలో ప్రజలకు మేము ఉన్నాం అనే భరోసా కల్పించాలనే సదుద్దే శంతో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత, మహిళా పోలీసు స్టేషన్ ఎ.సి.పి. టి.దైవ ప్రసాద్ పర్యవేక్షణలో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పరిదిలోని శక్తి టీం బృంధాలు నగరంలోని వివిధ ప్రదేశాలలో మహిళలకు, బాలికలకు వారి రక్షణకు కల్పించబడిన మహిళా చట్టాల గురించి శక్తి యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో ఆదివారం శక్తి టీం బృంధాలు నగరంలోని వివిద ప్రదేశాలలోని మహిళలకు, యువతులతో మాట్లాడి శక్తి యాప్ అనేది అక్రమార్కుల పాలిట ఆయుధంగా మారుతుందని, మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలకు యువతులకు శక్తి యాప్ వలన ఉపయోగాలను తెలియజేసి వారి ఫోన్ లలో శక్తి యాప్ లను డౌన్ లోడ్ చేయించడం,, సోషల్ మీడియా, సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పోక్సో యాక్ట్ గురించి, డైయల్ 112, ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం మొదలగు అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

# కీ.శే. కొసరాజు వెంకటాద్రి చౌదరి సేవలు అజరామరం



**గుడ్లవల్లేరు జులై 27 మేజర్ న్యూస్ :** రాజకీయ రారాజు కీ.శే. కొసరాజు వెంకటాద్రి చౌదరి (డాక్టర్ బాబు) 70వ జయంతిని ఆదివారం జరిపారు. గుడ్లవల్లేరు గ్రామంలో గల కీ.శే. కొసరాజు వెంకటాద్రి చౌదరి విగ్రహానికి గుడ్లవల్లేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పొట్లూరి రవి కుమార్, మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, టిడిపి ప్రముఖులు, ఎస్ఇఆర్ఎం విద్యా సంస్థ కార్యదర్శి వల్లభనేని వెంకట్రావు, జిల్లా టిడిపి నాయకులు జంగం మోహనరావు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు కొడాలి రామరాజు, జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ శాయన పుష్పావతి, వడ్లమన్నాడు టిడిపి నాయకులు పెన్నేరు రమేష్ బాబు, గుడ్లవల్లేరు మాజీ సర్పంచ్ పల్లెం నరసింహారావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కొసరాజు వెంకటాద్రి చౌదరి సేవలను స్మరిస్తూ గుడ్లవల్లేరు మండలంను తెలుగుదేశం పార్టీకి కంచు కోటగా మలచిన, అభివృద్ధి, సంక్షేమాలను పరుగు పెట్టించిన గొప్ప నాయకుడు వెంకటాద్రి చౌదరి అని టీడీపీ ప్రముఖులు వల్లభనేని వెంకట్రావు, ఎఎంసి ఛైర్మన్ పొట్లూరి రవికుమార్ పేర్కొన్నారు. అప్పటి ముదినేపల్లి, నేటి గుడివాడ నియోజకవర్గాల్లో తనకంటూ ఒక ప్రత్యేక క్యాడర్ వున్న నేతగా, మండలంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలతో మమేకమై సాగిన ఏకైక నేతగా కొసరాజు వెంకటాద్రి చౌదరి అమరుడని పేద, బడుగు ప్రతినిధులు వ్యాఖ్యానించడం విశేషం. కార్యక్రమంలో కౌతరం మాజీ ఎంపిటిసి పద్మజ తదితర టిడిపి శ్రేణులు పాల్గొని ఆయన సేవలను స్మరించారు. అనంతరం మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు.



# విద్యతో పాటు క్రీడలు అవసరమే...





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు విద్యార్థి దశలో విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరం అని శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు ఆదివారం స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విజ్ఞాన విహార విజయవాడ సమితి ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభా సభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ. క్రీడలు విద్యార్థుల యొక్క శారీరక ధా దారుఢ్యం తో పాటు మానసికంగా బలవంతులుగా ఎదుగుతారని అన్నారు అగ్నిమాపక అధికారి సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు ఆటల యొక్క ఆవశ్యకతను వివరించి వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన విహార విజయవాడ సమితి సంకులంలో ఉన్న 13 పాఠశాలల నుంచి విద్యార్థులు ఈ కార్యక్రమంలో చాలా ఆనందోత్సాహాలతో ఆటల పోటీల్లో పాల్గొన్నారు. కబడ్డీ, ఖో ఖో, చదరంగం, యోగ,షటిల్, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి పోటీలను అండర్ 14, అండర్ 17 విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ పాఠశాల ప్రిన్సిపల్ నాగ సూర్య తేజ ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.

# నేటి యువతకు ఆదర్శం అబ్దుల్ కలాం జీవితం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భరతమాత ముద్దుబిడ్డ భారతరత్న మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ అబ్దుల్ కలాం జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు అవనిగడ్డ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు అన్నారు ఆదివారం అబ్దుల్ కలాం వర్ధంతి పురస్కరించుకుని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సింహాద్రి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోలో అబ్దుల్ కలాం 1962లో చేరాలని అక్కడ ఆయన ఇతర శాస్త్రవేత్తలతో కలిసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయవంతముగా ప్రయోగించారు అన్నారు రోహిణి ఉపగ్రహాన్ని జులై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్షలోగి వదిలిన ఏకైక వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు భారత దేశపు మొట్టమొదటి స్వదేశ ప్రయోగ వాహనాన్ని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్ట్ డైరెక్టర్గా ఆయన కృషి చెప్పలేనిది అన్నారు భారతదేశపు మూడు అత్యున్నత పురస్కారాలు అయిన పద్మ విభూషణ్, పద్మభూషణ్, భారత రత్నాలతో పాటు 30 విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన వ్యక్తి అబ్దుల్ కలాం అని 2002 జులై 18న బ్రహ్మాండమైన మెజార్టీతో భారత రాష్ట్రపతిగా జులై 25న ప్రమాణ స్వీకారం చేసిన తొలిసారిగా ఒక శాస్త్రవేత్త భారతదేశ ప్రథమ పౌరుడిగా ఎన్నిక కావడం కలాం కు లభించిన విశిష్ట గౌరవం అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు ఆ పార్టీ నేతలు గాజుల జై గోపాల్ చింతలపూడి బాలు, కోడూరు సత్యనారాయణ గరికిపాటి కృష్ణారావు, సింహాద్రి రామనాథం అలపర్తి వెంకటరమణ, రేపల్లె శ్రీనివాసరావు, నివాళులర్పించారు.

# ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి విజయ అకాడమీలో డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్, డాక్టర్ టి పద్మావతి, డాక్టర్ గోపాలం శివన్నారాయణ, నాగళ్ళ భీమారావు విజయ అకాడమీ ప్రిన్సిపాల్, అబ్దుల్ కలాం అభిమాన సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికి చేసిన సేవలు ఆయన జీవితం నిజంగా స్ఫూర్తిదాయకమని అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడులోని రామేశ్వరంలో నిరుపేద తమిళ్ ముస్లిం కుటుంబంలో జన్మించి, చిన్నతనం నుండే కుటుంబ పోషణకు సహాయం చేస్తూనే చదువుకున్నారు అని అన్నారు. ఆయన వార్తాపత్రికలు అమ్ముతూ తన చదువు ఖర్చులను ఆయనే సమకూర్చుకునేవారు. తిరుచనాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో భౌతికశాస్త్రం అభ్యసించి, మద్రాస్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ లో డిగ్రీ చేశారని అన్నారు. మన భారతదేశంలో డీఆర్డీఓ, ఇస్రోలలో నాలుగు దశాబ్దాల పాటు శాస్త్రవేత్తగా పనిచేశారని, 1980 సంవత్సరంలో మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం ఎస్.ఎల్.వి. -3ప్రాజెక్టు డైరెక్టర్ గా కలాం కీలకపాత్ర పోషించి రోహిణి ఉపగ్రహాన్ని విజయవంతం చేశారని భారతదేశాన్ని స్పేస్ క్లబ్ లో చేర్పించారని కొనియాడారు. మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా షేప్ అని అభివృద్ధిలో ఆయన చేసిన కృషికి మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందారని మన దేశాన్ని అగ్ని, పృథ్వి వంటి క్షిపణుల అభివృద్ధి ప్రయోగాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. 1998లో జరిగిన అనుపరీక్షల్లో ఆయన సాంకేతిక కీలక పాత్ర పోషించి భారతదేశాన్ని అణుశక్తిగా మార్చటంలో సహాయపడ్డారని అన్నారు. మన దేశానికి 11వ రాష్ట్రపతిగా 2002 నుండి 2007 వరకు పనిచేశారు. ఆయన ముఖ్యంగా విద్యార్థులతో నిరంతరం సంభాషించడం,యువతలో స్ఫూర్తి నింపి జాతీయ అభివృద్ధి దిశగా ప్రోత్సహించారు. ఈ కారణంగానే ఆయనను ప్రజల రాష్ట్రపతి అని పిలిచేవారు. డాక్టర్ కలాం భారతదేశంలో అత్యున్నత పౌర పురస్కారాలతో సహా అనేక అవార్డులు, గౌరవాలు అందుకున్నారు. పద్మభూషణ్, పద్మ విభూషణ్,భారతరత్న అనే అత్యున్నతమైన పౌర పురస్కారాలు ఆయనకు దక్కాయి అని అన్నారు. చివరగా 2017 జూలై 27న షిల్లాంగ్లో ఒక ఉపన్యాసం చేస్తూనే ఆయన తుది శ్వాస విడిచారని ఆయన జీవితం, దేశానికి చేసిన సేవలు భారతీయ యువతకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం అభిమానుల్లో చలపల్లి 9వ వార్డు నెంబరు షేక్ సిలార్, అబ్దుల్ జబ్బార్, రావి రవి, మహమ్మద్ కరీముల్లా, పైడిపాముల కాశ్మీర్, షేక్ మోహిద్దిన్, గువ్వబత్తిన నాగేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఉస్తేపల్లి ఎత్తిపోతల పథకం పునః ప్రారంభం

**నందిగామ, జులై 27, మేజర్ న్యూస్:** చందర్లపాడు మండలం ఉస్తేపల్లి గ్రామములో ఉస్తేపల్లి ఎత్తిపోతల పథకంను పున: ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు ప్రారంభించి రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి దుద్దుకూరి శ్రీనివాసరావు, ఉస్తేపల్లి ఎత్తిపోతల పథకం అధ్యక్షులు పాపోలు భాస్కరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి బొందల రామకృష్ణ,ఆయకట్టు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజె అబ్దుల్ కలాం ఆశయాలను నెరవేరుద్దాం...

## మునిసిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను నెరవేర్చేందుకు పేద విద్యార్థులను ఆదుకునేందుకు సేవా తత్పరులు ముందుకు రావాలని మునిసిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. స్టార్ స్కూలులో ఆదివారం దివంగత మాజీ రాష్ట్రపతి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోబాబా ప్రసాద్ తో పాటు,కృష్ణాజిల్లా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సమన్వయ కమిటీ అధ్యక్షుడు పొట్లూరి వీర శేషగిరి రావు, కార్యదర్శి డా హసీంబేగ్,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు పి శ్రీరాంలు ఈ సందర్భంగా కలాం ఆశించిన విధంగానవ్య భారతాన్ని, విజ్ఞాన భారతాన్ని నిర్మించాలన్నారు. మానవతా వాదులు హిందూ కళాశాల విశ్రాంత అధ్యాపకులు దిట్టకవి వెంకటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, కరెడ్ల సుశీల, జిల్లా సమన్వయ కమిటీ కో ఛైర్మన్ ముదిగొండ శాస్త్రి, కారు మూరి రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షుడు బి అయ్యప్ప స్వామి,మద్దాల చింతయ్య, డా మల్లికార్జునుడు, నూర్జహాన్ తదితరులుకలాం జీవిత విశేషాలపై మాట్లాడారు. ఆగస్టు 16 నుంచి 22 వరకు ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని,పొట్లూరి వీర శేషగిరిరావు పిలుపునిచ్చారు. స్వాంతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్ధులకు,వివిధ పోటీలు, నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా మానవతా జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన పి శ్రీరాంను,విశాఖలో ప్రధాని, ముఖ్యమంత్రులతో స్టేట్ విన్నర్ గా గిన్నిస్ బుక్ రికార్డును అందుకున్న ముదిగొండ శాస్త్రిని, ఇటీవల జిల్లా స్థాయి యోగా పోటీల్లో,ప్రథమ స్థానంలో నిలిచిన మద్దాల చింతయ్యను, ద్వితీయ స్థానంలో నిలిచిన డా మల్లికార్జునుడును ఘనంగా సత్కరించారు.

## పశువులను రోడ్లపైకి వదిలితే చర్యలు తప్పవు

### బందరు డీఎస్పీ సిహెచ్.రాజా



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రహదారుల పైకి పశువులను వదిలి రహదారి ప్రమాదాలకు కారణమవుతున్న పశువుల యజమానులపై కొరడా జూలిపించేందుకు కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం సన్నద్ధమయింది. ఈమధ్య అధికంగా రహదారి ప్రమాదాలు రోడ్లపై పశువులు అడ్డుగా రావడం వలన జరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో కోన గ్రామానికి చెందిన కోమటి రంగయ్య అనే వ్యక్తి కోన నుండి పల్లె తుమ్మలపాలెం వెళ్లే క్రమంలో మధ్యలో ఉన్న వంతెన దాటుతూ ఉండగా రోడ్డుపై ఉన్న గేదెను గమనించక గుద్దడంతో ప్రమాదం సంభవించింది. చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. ఈ ప్రమాదానికి కారణమైన గేద యజమానిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇకపై ఎవరైనా రహదారుల పైకి పశువులను వదిలి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడమే కాక, వారినే పూర్తి బాధ్యులుగా చేసి చట్ట ప్రకారం శిక్షపడేలా చేయడంలో వెనకాడేది లేదని, కనుక మీ యొక్క పశువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలే గాని రహదారుల పైకి వదలవద్దని హెచ్చరికలు జారీ చేయడమైనది. అని డీఎస్పీ సీ హెచ్ రాజా తెలిపారు.

## ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్ అవగాహన సదస్సు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం రైల్వే స్టేషన్ సమీపంలొని మన కన్వెన్షన్ హాల్లో జరిగిన జిల్లా అసోసియేషన్ మొదటి సర్వసభ్య సమావేశం, ఎన్ ఆర్ ఎక్స్ డ్రగ్స్ పై అవగాహన సదస్సులో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కోట అనిల్ కుమార్ మాట్లాడుతూ నిషేదిత ఎన్ ఆర్ ఎక్స్ డ్రగ్స్ నియంత్రణపై కట్టుదిట్ట మయిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి తదితర మత్తు పదార్ధాలను అరికట్టిన నేపథ్యంలో మత్తు కలిగించే వివిద మందులకు మెడికల్ షాపులను ఆశ్రయిస్తున్నారని ఆయన పెర్కొన్నారు. ప్రిస్క్రిప్షన్ లెకుండా ఇటువంటి మందులు విక్రయించరాదని,మెడికల్ షాపులకు ఆయన సూచించారు. ఎన్ ఆర్ ఎక్స్ డ్రగ్స్ నియంత్రణలో మెడికల్ షాపులకు సామజిక బాధ్యత ఉందన్నారు. ఈకార్యక్రమంలో మచిలీపట్నం డ్రగ్స్ ఇన్స్పెక్టర్ బొంతు అన్వేష్ రెడ్డి గుడివాడ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ యం.జయలక్ష్మి,విజయవాడ జోన్ 3 డ్రగ్స్ ఇన్స్పెక్టర్ బి.గోపాలకృష్ణ, టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ ఎమ్.వీరాంజనేయులు అసిస్టెంట్ డైరెక్టర్ రిటైర్డ్ పరుచూరి రాంబాబు కృష్ణా జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షుడు భట్,కార్యదర్శి గుప్తా అసోసియేషన్ నగర అద్యక్ష,కార్యదర్సులు ఉదయగిరి సురెష్,మాదిరెడ్డి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు



**గన్నవరం, జూలై 27, మేజర్ న్యూస్ :** మానవతా స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో గన్నవరం ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఆదివారం దళితవాడ కి చెందిన విద్యార్థినీ, విద్యార్థులుకు పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రధమ బహుమతి తిరివీధి ప్రజ్వల్ గాను 3000 రూ., చదువుల కీర్తన 2000 రూ., తిరువీధి శశిధర్ 1000 రూ. విద్యార్థులకు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రోత్సాహంగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ హృదయపూర్వకంగా విద్యార్థిని విద్యార్థులను అభినందించి, ప్రతి ఒక్క విద్యార్థి చదులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువులో రాణించి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా కృషి చేయాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మానవతా స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ కర్ర వరప్రసాద్, అధ్యక్షులు వీసం ప్రసాదరావు, కార్యదర్శి వడ్లమన్నాటి వెంకట కృష్ణమోహన్, ముక్కామల సుబ్బారావు గన్నె వెంకట్రావు, శ్రీకాకుళం సత్యనారాయణ, వడ్లమూడి వెంకటేశ్వరరావు, జిల్లా ఎంఈఎఫ్ కృష్ణా జిల్లా అధ్యక్షులు దేవరపల్లి విక్టర్ బాబు, గన్నవరం నియోజకవర్గ ఎంఈఎఫ్ అధ్యక్షులు దేవరపల్లి ఏసుబాబు, వల్లూరి చక్రవర్తి, మానవతా స్వచ్ఛంద సంస్థ కార్యవర్గ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో జెట్ స్పీడ్‌లో సూపర్ సిక్స్ అమలు

**నందిగామ, జులై 27, మేజర్ న్యూస్:**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నందిగామ శాసనసభ్యురాలు తంగరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు.త్వరలో పీ4 లింక్ ద్వారా మహిళలకు ప్రతి నెల రూ.1500 భృతిగత ప్రభుత్వ హయంలో రాష్ట్ర ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి దూరంగా వున్నారు. అందుకే ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ లో వున్న సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో అధికారంలో రాగానే చెప్పిన విధంగా పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచి ప్రతి నెల ఒకటో తారీఖు నాలుగు వేల రూపాయలు ఎన్డీయే కూటమి అందించటంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో అమలు చేస్తోందని వీరంకి శ్రీవీరాస్వామిన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ గర్మిడి సురేష్, గ్రామ పార్టీ నాయకులు చాపల మడుగు వెంకటరమణ,అమర్నేని ఆశ, చిన్న బాబు, బూత్ కన్వీనర్ ప్రభాకర్, టింకు, బుర్ర ప్రకాష్, కమలాకర్ రావు, అఖిల్, నాయక్ లు, శ్రీనివాసరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బధిరుల బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటిన నాగూర్ పాషా

### చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రన్నర్-అప్ గెలుపు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** బధిరుల( డి ఈ ఎఫ్) ఆధ్వర్యంలో జులై 24 నుండి 26 వరకు చెన్నై, రాయపేటలోని వెస్లీ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా నిర్వహించిన నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్.టి.టి.పి.ఎస్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి నాగూర్ పాషా తన అద్భుత ప్రతిభను ప్రదర్శించి ఫైనల్స్‌లో రన్నర్–అప్ స్థానం సాధించారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారులతో పోటీ పడుతూ ఫైనల్ వరకు ప్రవేశించిన నాగూర్ పాషా, చివరి మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచి రన్నర్–అప్‌గా నిలిచారు. ఈ విజయం సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా మెమెంటో ప్రదానం చేశారు. ఈ విజయం తర్వాత ఆదివారం ఉదయం నాగూర్ పాషా కొండపల్లికి చేరుకున్న సందర్భంగా స్థానికులు, సహోద్యోగులు, క్రీడాభిమానులు ఘన స్వాగతం పలికారు. పాషా సాధించిన ఈ గౌరవం మిగతా బధిరుల క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం




**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు గ్రామంలో న్యాయం పల్లి రామకృష్ణ, ఎం జె నాయుడు హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం శ్రీ లక్ష్మీ అగ్రోస్‌లో నిర్వహించారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో ఎముకలు, నరాలు, కీళ్లు, ఆర్థరైటిస్,, మోకాళ్ళు కు సంబంధించిన వైద్య పరీక్షలను చేశారు. ఈ వైద్య పరీక్షలను ఎం జె నాయుడు హాస్పిటల్ వైద్య విభాగం డా. జాఫర్ (ఎముకల వైద్య నిపుణులు) వందమందికి పైగా కీళ్లకు సంబంధించిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి వాటికి సంబంధించిన మందులను ఉచితంగా అందజేసినట్లు డాక్టర్ జాఫర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు, తెదేపా సీనియర్ నాయకులు న్యాయంపల్లి రామకృష్ణ, బి. గోపి రాజు, జంగా కిషోర్, పీ నాగరాజు, హాస్పటల్ సిబ్బంది పిఆర్ఓ సూరిశెట్టి కృష్ణయ్య పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ వల్ల రోడ్డున పడిన పేద కుటుంబం

### దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వినతి





**నందిగామ, జులై 27, మేజర్ న్యూస్:** రెక్కాడితే డొక్కాడని కుటుంబం నారాయణ ది. పలు ప్రమాదాలు బారిన కోలుకుని కుటుంబాన్ని ఈదుకోస్తుంటే పుండు మీద కారం చల్లినట్లుగా ఆర్ టి సి బస్సు డీ కొట్టడంతో తలకు బలమైన గాయం, కాలు విరిగి పోవటంతో నారాయణ కుటుంబానికి దిక్కులేని ఆనాధగా మారింది.నందిగామ మండలం సోమవరం గ్రామానికి చెందిన చావల నారాయణ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కాలు పూర్తిగా విరిగిపోయి ఇంటికి పరిమితమయ్యారు. గతంలో 2013 లో కూడా రోడ్డు ప్రమాదంలో పిన్నమనేని హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీ జరిగింది, అప్పటి నుండి డాక్టర్లు ఎట్టి పనులు చేయలేవని చెప్పటంతో 2014/జూన్ లో నందిగామ వచ్చి అద్దెకి వచ్చి,పెట్రోల్ బంకు లో కుదిరి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మరల 2020లో నందిగామ డి బి హెచ్ స్కూల్ దగ్గర లారి డీ కొనటంతో తలకి బలమైన దెబ్బలు తగలటంతో విజయవాడ లత హాస్పిటల్లో చికిత్స పొంది కొన్నాళ్ళు కి కోలుకుని కూడా మరలా పెట్రోల్ బంకులో పని చేస్తున్నారు. తిరిగి ఈ నెల25వ తేదీన అశోక్ నగర్ పెట్రోల్ బంకు లో పని ముగించుకుని, తిరిగీ ఉదయం 10:30 గంటలకు ఇంటికి వచ్చే సమయంలో విజయవాడ నుండి వస్తున్న బస్సు డీ కొట్టడంతో, తలకి బలమైన గాయమై, కుడి కాలు వీరిగి ఒళ్ళంతా బలమైన దెబ్బలు తగిలాయి. విజయవాడ హాస్పిటల్ కి చికిత్స పొందుతున్నారు.

**దాతలు ఆదుకోవాలి : కుటుంబ సభ్యులు**

పెట్రోల్ బంక్‌లో పనికెళ్ళితేనే కుటుంబం గడిచేది. పలు మార్లు ఆక్సిడెంట్ లు జరగడం వలన ఆరోగ్యం సరిగా లేదు. ఒకే కిడ్నీ తో జన్మించాడు. షుగర్ ఉంది. ఇద్దరు పిల్లలు పాప 8 సం. మాటలు రావు. నడవలేదు. కూర్చోలేదు. పాపకి నెల నెల మందులు వాడాలి. బాబుకి 7 ఇయర్స్, భార్య పాపని చూస్కోవాలి. ఎటువంటి పనికి వెళ్ళే అవకాశం లేదు. దయచేసి దాతలు ఎవరైనా నారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ఆర్తనాదాలతో వేడుకుంటున్నారు. నారాయణ ది రెక్కాడితే డొక్కాడని కుటుంబం. దాతలు ఎవరైనా ముందుకు ఆదుకోవడానికి రావాలని నారాయణ భార్య, పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.సెల్ నెం.పోన్ పే నెంబర్స్ 9059166260 9959812483కు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

## అంగన్ వాడి కేంద్రానికి మరమ్మతులు చేయించిన పెనుమత్స గ్రామ సర్వీస్ ట్రస్ట్





**పమిడిముక్కల జులై 27 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెనుమత్స గ్రామంలోని దళితవాడలో గల అంగన్ వాడి కేంద్రం ను గ్రామ సర్వీస్ టెస్ట్ అధ్వర్యంలో మరమ్మతులు చేయించి వినియోగంలోనికి తెచ్చారు. భవన సమస్యల వల్ల విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అంగన్ వాడి కార్యకర్త నిర్మల జ్యోతి సర్వీస్ ట్రస్ట్ సభ్యులకు సమస్యను చెప్పగా వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు. సుమారు 40 వేల రూపాయల వ్యయంతో అంగన్ వాడి కేంద్ర భవనం తలుపులకు మెస్ డోర్లను, కిటికీలకు మెస్‌లను, ఫ్లోరింగ్ ను, బాత్రూం డోర్ ను ఏర్పాటు చేయడంతో పాటు భవనానికి రంగులను వేయించారు. పెనుమత్స గ్రామ అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్న గ్రామ సర్వీస్ ట్రస్ట్ సభ్యులకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. అంగన్ వాడి కార్యకర్త నిర్మల జ్యోతి, సహాయకురాలు విజయలక్ష్మి, గ్రామస్తులు పాగోలు కుమార్, నాగరాజు, జుజ్జువరపు నాంచారయ్య, మొవ్వ కోటేశ్వరావు, మట్ట కుటుంబ రావు, పోతురాజు, నేతాజీ, యేషయ్య, నాగలక్ష్మి, ప్రశాంతి, దివ్య గ్రామ సర్వీస్ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.



## పార్వతి అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజలు



పామర్రు జులై 27 మేజర్ న్యూస్ : పామర్రు లోని శివాలయంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం శ్రీమత్ పార్వతీ అమ్మ వారికి ప్రత్యేకంగా లక్ష కుంకుమార్చన నిర్వహించారు. వేద విద్వాన్ భేతనబొట్ల ఫణికుమార్ శర్మ ఆధ్వర్యంలో పామర్రు గీత పారాయణ భక్త బృందం సభ్యులు, బ్రాహ్మణ మహిళా మండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని లక్ష కుంకుమార్చన నిర్వహించారు, శివాలయం అర్చకులు తోలేటి నాగ సోమేశ్వర శర్మ భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు.

## పామర్రు స్టేషన్‌లో రౌడీషీటర్‌లకు కౌన్సిలింగ్ నిర్వహణ



**పామర్రు జులై 27 మేజర్ న్యూస్ :** పామర్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు, సస్పెక్ట్ షీటర్ లకు ఆదివారం స్టేషన్ ఆవరణలో ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ కౌన్సెలింగ్ నిర్వహించారు. కొత్త నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. నేరాలు పునరావృతం అయితే నగర బహిష్కరణ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. మండల పరిధిలో ఎలాంటి సంఘటనలు జరిగినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగినా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నేరాలకు దూరంగా ఉన్న వారిపై రౌడీ షీట్, సస్పెక్ట్ షీట్లను తొలగిస్తామని ఈ సందర్భంగా ఎస్సై వారికి హామీ ఇచ్చారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించండి




**పెదపారుపూడి జులై 27 మేజర్ న్యూస్:** పెదపారుపూడి మండల ఆశ వర్కర్ల మహాసభ కె.పద్మశ్రీ అధ్యక్షతన స్థానిక నవజీవన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి పి.ధనశ్రీ మాట్లాడుతూ ఎంతో కాలం నుండి ఆశ వర్కర్లు పోరాటాలు చేస్తున్నప్పటికీ, ఎన్ని ప్రభుత్వాలు మారినా వారి గోడు పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, యాప్ భారాలు తగ్గించాలని, ఆశా వర్కర్లు వాడే రికార్డులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, రికార్డుల్లో నమోదు చేసిన ప్రభుత్వ ఉద్యోగి అనే పదాన్ని డిలీట్ చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ, ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన స్కీం వర్కర్ల గోడు పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడని, ప్రభుత్వాల తీరు మారకపోతే పోరాటమే శరణ్యమని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం ఆఖరిలో విశాఖపట్నంలో జరిగే సిఐటియు ఆల్ ఇండియా మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆశా వర్కర్ల మండల కమిటీ కన్వీనర్ గా కె.పద్మశ్రీ, కో కన్వీనర్ గా నాగేశ్వరమ్మ, మరో ఐదుగురు సభ్యులతో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. సిఐటియు మండల కన్వీనర్ ఉప్పలపాటి అనూష ను గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర ప్రసాద్, పుష్ప, విజయకుమారి, రాజేశ్వరి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి సంక్షేమ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే రాజా నియామకం



పామర్రు జులై 27 మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి సంక్షేమ కమిటీ చైర్మన్ గా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా నియమితులయ్యారు. ఈ కమిటీలో చైర్మన్ కుమార్ రాజా తో పాటు మరో 11 మంది సభ్యులు ఉన్నారు. ఈ కమిటీలో శాసనసభ్యులు కొండ్రు మురళీమోహన్, కొలికిపూడి శ్రీనివాసరావు, తాటిపర్తి చంద్రశేఖర్, దేవ వరప్రసాద్, బోనెల విజయ్ చంద్ర, ఎమ్మెస్ రాజు, రోషన్ కుమార్ సొంగా, బి.ఎల్.విజయ్ కుమార్, శాసన మండలి సభ్యులు కావలి గ్రీష్మ ప్రసాద్, బొమ్మి ఇస్రాయెల్, మేరుగ మురళీధర్ సభ్యులుగా నియమితులయ్యారు. నూతనంగా రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి సంక్షేమ కమిటీ చైర్మన్ గా నియమితులైన కుమార్ రాజాకు పలువురు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని దళిత వర్గాల సంక్షేమం కోసం ఆయన నాయకత్వంలోని కమిటీ అద్భుతంగా పనిచేసి కోట్ల మంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, కోట్లాదిమంది ఎస్సీ కుటుంబాలకు తోడుగా ఉంటారని, వారి ఆలోచనా విధానానికి బాసట వేస్తారని, ఆ పదవికి వన్నె తీసుకురావాలని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అలంకరించి మాకు చేదోడుగా నిలవాలని వారు పేర్కొంటూ శుభాకాంక్షలు తెలిపారు. కుమార్ రాజా రాష్ట్ర స్థాయిలో పదవి చేపట్టటం పామర్రు నియోజకవర్గ ప్రజలకు ఎంతో గర్వకారణమని, ఆయన ఆ పదవిని సమర్థవంతంగా నిర్వహించగలరనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, లింగమనేని రామలింగేశ్వరరావు, రాజులపాటి శ్రీనివాసరావు, వీరవనేని శివరామ ప్రసాద్, చలసాని రమేష్ చౌదరి (చంటి), కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీదాసు, ఘంటా సురేష్, మండపాక శంకర్ బాబు, చింతపల్లి వెంకటేశ్వరరావు, మూడే శివశంకరరావు, సూరపనేని వెంకట సత్యనారాయణ, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ లతోపాటు తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కుమార్ రాజాకు శుభాకాంక్షలు తెలిపారు.

## కేశవ కుటుంబ సభ్యులకు తంగిరాల సౌమ్య పరామర్శ



నందిగామ, జులై 27, మేజర్ న్యూస్: పట్టణం లోని సీఎం రోడ్డులో ఆదివారం నాడు ఇటీవల మృతి చెందిన ఐనంపూడి కేశవ నారాయణ మృతికి సంతాపం తెలియజేస్తూ, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధూపదీప నైవేద్య పథకానికి శ్రీరామమందిరం ఎంపిక



కోడూరు మేజర్ న్యూస్ : దేవాదాయ శాఖ ధూపదీప నైవేద్య పథకం పరిధిలోకి కోడూరు మండలం జయపురంలోని శ్రీరామ మందిరం ఎంపికైనట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదివారం తెలిపారు. తక్కువ ఆదాయం కలిగిన ఆలయాల్లో అర్చకులకు ఆర్థిక స్వావలంబన కల్పించే ప్రధాన ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం ధూపదీప నైవేద్య పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ఈ ఆలయానికి సహాయం కోరుతూ తన విజ్ఞప్తి మేరకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ ఆలయానికి ప్రతి నెల రూ.10వేలు ఆర్థిక సహాయం మంజూరు చేయనున్నట్లు వివరించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు, మంత్రి రామనారాయణ రెడ్డికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదములు తెలిపారు.



## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయానికి దాతలు వాటర్ ట్యాంకర్ బహుకరణ

పెనుగంచిప్రోలు, జులై 27 మేజర్ న్యూస్ : పెనుగంచిప్రోలు పట్టణంలో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నకు బాపట్ల జిల్లా కొరిసపాడు మండలం రాచపూడి గ్రామస్తులు శ్రీ ఉప్పుటూరి చంద్రశేఖర్,భాగ్యలక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు శ్రీనివాసరావు లక్ష్మీ దంపతులు కలిసి సుమారు 2 లక్షల రూపాయలు విలువచేసే వాటర్ ట్యాంకర్ ను శ్రీ అమ్మవారి దేవస్థానము నకు విరాళంగా ఇచ్చినారు. వారికి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు ధర్మకర్తలు, బెజవాడ శ్రీనివాసరావు, పాలాది వెంకటరమణ,ఆలయ కార్య నిర్వహణ అధికారి బిహెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్, సూపరెంటెండ్ కే లక్ష్మణ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు ఆనంగి శ్రీనివాస్ యాదవ్ లు,ఆలయ అర్చకులు, వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు. అని ఆలయ ఈవో తెలిపారు.

## ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులకు సంక్షేమ పథకాలు



జి.కొండూరు మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.జి.కొండూరు మండలం లోని గంగినేనిపాలెం గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వర్తింపు గురించి లబ్ధిదారులను ప్రశ్నించారు. ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.' సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో జరుగుతుందన్నారు.ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు.సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. కీలక ప్రాజెక్టుల వివరాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పించారు.ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చేదిశగాఈకార్యక్రమందోహదపడుతుందన్నారు.తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, 16,347 పోస్టులతో డీఎస్సీ, 8.5లక్షల మందికి ఉద్యోగ కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.సూపర్ సిక్స్ పథకాలతో పాటు పేదల సంక్షేమం, పరిశ్రమల స్థాపన, పెట్టుబడులతో ఉద్యోగ కల్పన, ప్రాజెక్టుల పునరుద్ధరణకు కృషి జరుగుతోందన్నారు.ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ అమలు, అన్న క్యాంటీన్లతో 5 రూపాయలకే నాణ్యమైన భోజనం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ఎన్నికల హామీలను కూటమి సర్కారు నిలబెట్టుకుంటుందన్నారు. మన బిడ్డల బంగారు భవితకు ప్రధాని మోదీ గ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## నిభానుపూడిలో 9 మంది జూదరుల అరెస్ట్

**లక్షా 53 వేల నగదు,11 మోటార్ సైకిళ్ళు, రెండు కార్లు స్వాధీనం**

పామర్రు జులై 27 మేజర్ న్యూస్ : మండల పరిధిలో జూదం నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు పామర్రు సీఐ వి.శుభాకర్ నేతృత్వంలో సర్కిల్ సిబ్బంది దాడులు నిర్వహించి తొమ్మిది మంది జూదరులను అదుపులోనికి తీసుకున్నారు. మండలంలోని నిభానుపూడి కాలవ గట్టుపై జూదం నిర్వహిస్తున్నారనే సమాచారం అందగా వెంటనే ఆయన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి చేశారు. దాడిలో 9 మంది జూదరులను అదుపులోనికి తీసుకోవడంతోపాటు లక్షా53 వేల రూపాయల నగదు, 11 మోటార్ సైకిళ్ళు, రెండు కారులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే అదుపులోనికి తీసుకున్న వారి వద్ద నుండి సెల్ ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నామని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శుభాకర్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎక్కడైనా జూదం, కోడిపందాలు నిర్వహిస్తున్నట్లయితే సమాచారం అందించాలని కోరారు. జూద క్రీడలకు పాల్పడితే సహించేది లేదని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలో ఇప్పటికే జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావు, గుడివాడ డిఎస్పి వి.ధీరజ్ వినీల్ నేతృత్వంలో అసాంఘిక కార్యాలాపాలపై ఉక్కుపాదం మోపేలా కఠిన చర్యలు తీసుకుంటున్నామని సిఐ తెలిపారు.

## కొండిపర్రులో పల్లెనిద్ర చేసిన ఎస్ఐ రాజేంద్రప్రసాద్



పామర్రు జులై 27 మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొండిపర్రు గ్రామం లో పామర్రు రాజేంద్రప్రసాద్ గ్రామాన్ని సందర్శించి పల్లెనిద్ర చేశారు. ప్రతి ఒక్క అధికారి గ్రామాలను సందర్శించి అక్కడి సమస్యలను తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ ఇచ్చిన ఆదేశాల మేరకు ఎస్సై రాజేంద్రప్రసాద్ గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకుని గ్రామములో నిద్రించారు. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలతో ముఖాముఖి చర్చించి వాటికి పరిష్కార మార్గాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు నూకారపు వీరాంజనేయులు, బూత్ కన్వీనర్ పసుపులేటి విజయ్ కుమార్, పార్టీ నాయకులు సువర్ణ రాజు, ఏకుల చిరంజీవి, పోలగాని ఈశ్వరరావు, రమేష్, రవి, అంజి, పలువురు గ్రామస్తులు పాల్గొని ఎస్ఐ రాజేంద్రప్రసాద్ కు సహకారం అందించారు.

## సిఎస్ఐ చర్చిలో వృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీ



జి.కొండూరు మేజర్ న్యూస్ : సీఎస్ఐ చర్చి ఆవరణంలో ఆదివారం మాజీ ఏం సి డైరెక్టర్ బేతపూడి నిర్మల యేసు దంపతుల కుమారుడు ప్రవాస భారతీయులు బేతపూడి శ్రీనివాసరావు ఆయన సతీమణి దీప ఆర్థిక సహాయ సహకారాలతో వృద్ధులకు, వితంతువులకు చీరలను పంపిణీ చేశారు. దాత శ్రీనివాసరావు, దీపా దంపతులు స్వదేశానికి ఏడు సంవత్సరాల తర్వాత తిరిగి స్వగ్రామంజి కొండూరుకు తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా సేవా దృక్పథంతో వృద్ధులకు వితంతువులకు తమ తల్లిదండ్రుల ఆశీస్సులతో చీరలను తమ సొంత నిధులు వెచ్చించి చీరల పంపిణీ చేశారు ఇచ్చార. అలాగే సంగస్తులు బేతపూడి ఏసు రత్నం,నిర్మల కుటుంబ సభ్యులు సంఘస్తులకు మిఠాయిలను పంపిణీ చేశారు. స్థానిక సీఎస్ఐ చర్చి అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బేతపూడి నిర్మల యేసు కుటుంబ సభ్యులు, సంఘ కాపరి ఎం జాన్ కోటేశ్వరరావు,గ్రామ సర్పంచ్ మండల అరుణ, సంఘ పెద్దలు బట్టపర్తి రాజు, మండల యెహోషువ మంద దిలీప్, మండల శేఖర్ మందాకాంతయ్య, బట్టపర్తి శేఖర్ బాబు,యం.రవికుమార్ బేతపూడి చిన్న నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆరోగ్యంగా వుంటేనే సమాజాభివృద్ధి సాధ్యం





**కేశినేని ఫౌండేషన్, ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం**

**ఫ్రీ మెగా ఐ మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన కేశినేని వెంకట్**

**సోమవారం శంకర్ కంటి ఆసుపత్రిలో 30 మందికి కంటి ఆపరేషన్లు**

**కంటి పరీక్షలు చేయించుకున్న 250 మంది**

**విజయవాడ మేజర్ న్యూస్ :** పశ్చిమ నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా వున్నారు. ప్రజలు చాలామంది కంటి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. అందరికీ కళ్లు ప్రధానం...వాటిని చాలా జాగ్రత్త పరి రక్షించుకోవాలి. ప్రజలందరూ ఆరోగ్యంగా వుంటేనే సమాజాభివృద్ధి సాధ్యమ వుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు టిడిపి యువ నాయకు డు కేశినేని వెంకట్ అన్నారు. పశ్చిమనియోజకవర్గంలోని గణపతిరావురోడ్ గల ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కేశినేని ఫౌం డేషన్, ఫినిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి టిడిపి యువ నాయకుడు కేశినేని వెంకట్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేశినేని వెంకట్ కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. కేశినేని వెంకట్ ను మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా ముస్లిం సంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. ముందుగా కేశినేని వెంకట్ నాయకులతో కలిసి టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నాయకులతో కలిసి ప్రారం భించారు. అలాగే ఈ శిబిరానికి హాజరైన ప్రజలతో కేశినేని వెంకట్ మాట్లాడి వారు ఇబ్బంది పడుతున్న కంటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అందరితో పాటు కేశినేని వెంకట్ కూడా ఈ శిబిరంలో కంటి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ ఫీనిక్స్ ఫౌండేషన్, కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైపు శిబిరం ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. ఫినిక్స్ ఫౌండేషన్ చైర్మన్ చుక్కపల్లి రాకేష్ మాట్లాడుతూ ఈ ఐ క్యాంప్ లో 250 మందికి పైగా ప్రజలు పరీక్షలు చేయించుకోగా, వీరిలో 30 మందికి కంటి ఆపరేషన్లు చేయాల్సిన అవసరం వుందన్నారు. ఆ 30 మందికి కేశినేని ఫౌండేషన్, ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పెదకాకాని లోని శంకర్ కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు చేయించటం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్రీ ఐ క్యాంప్ లో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి ఉచితంగా ముం దులు అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో,టిడిపి రాష్ట్ర కార్యని ర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, నియోజకర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు (చిట్టిబాబు), ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షు డు ఆర్.మాధవ, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, డివిజన్ అధ్యక్షులు మధు, జాహీద్, హాజీజ్, దుర్గారావు, గంగాధర రెడ్డి, ఈగల సాంబ, జోగేష్, అమర మురళీ, క్లస్టర్ ఇన్ చార్జులు డి ప్రభుదాసు, వివికె నరసింహారావు, సుభాని, ధనేకుల సుబ్బారావు, టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ, మైలవరపు దుర్గా రావు, తమీమ్ అన్సార్, గోలి శ్రీనివాస్, ఐటిడిపి స్రవంతి, చైతన్య, దాడి మురళీ, విజయలక్ష్మీ, రామలక్ష్మీ, శాంతి, వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు దేవాలయం స్పందన

**నేటి దినపత్రిక సూర్య జర్నలిస్ట్ గుర్రం ప్రసాద్**

**గన్నవరం, జూలై 27, మేజర్ న్యూస్ :** గన్నవరం ప్రాంతంలో దివ్యాంగులకు స్పందన మానసిక వికాస కేంద్రం దేవాలయం వంటిదని నేటి దినపత్రిక సూర్య సీనియర్ జర్నలిస్ట్ గుర్రం ప్రసాద్ అన్నారు. కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, దావాజిగూడెం లో ఉన్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో ఆదివారం వల్లంకొండ రఘు, కవిత ( ఐర్లాండ్) కుమారుడు చిరంజీవి కృతికేష్ కి జన్మదినోత్సం జరిగింది. ఈ సందర్భంగా తన మిత్రులైన వల్లంకొండ రఘు తరుపున జర్నలిస్ట్ గుర్రం ప్రసాద్ నిత్యావసర వస్తువులు అందించారు. అనంతరం జర్నలిస్ట్ ప్రసాద్ మాట్లాడుతూ స్పందన లో ఉచితంగా విద్యా, వైద్య, రవాణా, భోజనం వంటి సౌకర్యాలు కల్పించి అద్భుతమైన సేవలు అందిస్తున్నారని ఇది సంస్థకు ఎంతో భారంతో కూడుకున్నదని మనమంతా కూడా చేయూత అందించాలని ఆయన అన్నారు. వల్లం కొండ రఘు విదేశాల్లో ఉన్నప్పటికీ సొంత గడ్డ మర్చిపోకుండా సేవలు చేయడం ఎంతో అభినందనీయమని ప్రసాద్ అన్నారు. భవిష్యత్తులో స్పందనకి సహకారాలు అందిస్తామని,




దివ్యాంగు బాలలను సొంత పిల్లలగా భావించి ఎంతో అత్యుత్తమైన సేవలు అందిస్తున్న సంస్థ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ సేవలు ఎంతో ప్రశంసనీయమని ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్పందన బాలలకు స్వీట్లు, కేకులు అందించడం జరిగింది. వల్లంకొండ రఘు కి సంస్థ సెక్రటరీ రజిత వెంకట్ ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీకొండలమ్మ గుడిలో శ్రావణమాసం సందడి





**గుడ్లవల్లేరు జూలై 27 మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భముగా ఆదివారం కూడా అగుట వలన భక్తులు విశేష సంఖ్య లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తరించినారు. శ్రీ అమ్మవారిని సుమా రు 20,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు తాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్య ములు కలగ కుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యని ర్వహణాధికారి ఆకుల కొండలరా వు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ అమ్మవారిని ధర్శించుకోనుటకు విచ్చేసిన భక్తు లకు ఉచిత ప్రసాద వితరణ చేయటమైనది. శ్రీ కొండ లమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసి న భక్తులకు ఏ విధమైన అసౌక ర్యములు, అవాంఛనీయ, సంఘ టనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పా ట్లు చేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

**చిత్తూరు జిల్లా జడ్జి పూజలు**

చిత్తూరు జిల్లా జడ్జి అరుణ సారిక ఆదివారం శ్రీకొండలమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేసుకునియున్నారు. వీరికి దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి ఆకుల కొండలరావు శ్రీ అమ్మ వారి చిత్ర పటం, వస్త్రాలు ప్రసాదం అందచేశారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విన తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకట నలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం



**ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమ స్యల పరిష్కార వేదిక –మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, ముని సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక– మీకోసం కార్యక్రమం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాల యాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా స మస్యల పరిష్కార వేదిక – మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజ లు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ కోరారు.

## శ్రీ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పునః ప్రారంభం



**నందిగామ, జూలై 27, మేజర్ న్యూస్:** మం డలంలో రాఘవపురం గ్రామంలో శ్రీ సీతారామ లిఫ్ట్ఇరిగేషన్ మోటార్ స్విచ్ ఆన్ చేసి ఆదివారం ప్రారంభించారు. రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకో వాలని, రైతు సంక్షేమం కూటమి ప్రభుత్వ సాధ్యమని టిడిపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్,ఇరిగేషన్ చైర్మన్ చాపలమడుగు వెంకటరమణ, రాఘవపురం కమ్మవారిపాలెం రైతులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999